ALLIANCE One



# వ్యాపార నిర్వహణ నియమావళి


**Corporate Compliance Office**

**+1 919 379 4118**

**Compliance@pyxus.com**

Pyxus International, Inc.
6001 Hospitality Court
Suite 100
Post Office Box 2009
Morrisville, NC 27560
United States of America
www.pyxus.com



Version 3.2
Revised August 11, 2016
Updated August 8, 2024

**టోల్ – ఫ్రీ కంప్లయన్స్ హెల్ప్‌లైన్***

**ఇండియా**

022 5097 2755

www.pyxus.ethicspoint.com

**కంప్లయన్స్  హెల్ప్‌లైన్ ఒక స్వతంత్ర మూడవ పార్టీ ద్వారా నిర్వహించబడుతుంది.*

# సమగ్రతా ప్రకటన

అలయెన్స్ వన్ ఇంటర్నేషనల్, ఇంక్("AOI" లేదా "కంపెనీ") 21 వ శతాబ్దపు వ్యాపార సవాళ్లను ఎదుర్కోవడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది మరియు అన్ని రంగాలలో ఈ సవాళ్ళను విజయవంతంగా ఎదుర్కోవడానికి మేం అంకితత్వంతో ఉన్నాము. అన్నింటికంటే ముఖ్యమైనది మన వ్యాపారాన్ని పూర్తి సమగ్రతతో నిర్వహించడం.

ఎన్నో ఏళ్లుగా, ఎంతో మంది వ్యక్తుల ద్వారా నిర్మితమై, ప్రపంచవ్యాప్తంగా ప్రకటితమైన మన గౌరవం, నిజాయితీ మరియు సత్ప్రవర్తన కలిగిన మన నిర్వహణ, మనం చేయబోయే ప్రతీ కార్యక్రమం ద్వారా పరీక్షింపబడి మరియు రుజువు చేయబడతాయి. ఇప్పుడు మనం ఇంతకు ముందు కంటే మరింత విశ్వవ్యాప్తంగా, క్రియాశీలకంగా మరియు కష్టమర్ ఆధారంగా తయారయ్యాము. కానీ మన పోటీని విజయవంతంగా ఎదుర్కొని మరియు కష్టమర్‌ను సంతృప్తి పరచడానికి చేసే ప్రయత్నాలలో న్యాయమైన మరియు నైతిక మార్గాలను పాటించడంలో మన అంకితభావం దగ్గరే మొదలై అక్కడే ముగుస్తుంది మరియు ఒక విశ్వవ్యాప్తమైన కంపెనీగా మనం కొన్ని విశ్వజనీన నియమాలను నెలకొల్పి వాటిని తప్పక పాటించాల్సి ఉంటుంది.

మన యొక్క వ్యాపార నిర్వహణ నియమాలు ("CBC" లేదా "కోడ్") అనేది మన న్యాయబద్ధమైన మరియు నైతికపూర్వకమైన ప్రవర్తనకు మార్గదర్శి. ఇది ప్రతీ ఉద్యోగి నుంచి కంపెనీ ఆశిస్తున్న చట్టబద్ధమైన నైతిక ప్రవర్తన ఏదో స్పష్టంగా నిర్వచించడం జరుగుతుంది - ఇది ఒక బాధ్యత, ఇంకా చెప్పాలంటే ఉద్యోగ నిర్వహణకు ఒక షరతులాంటిది. AOI డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు మరియు ఏజెంట్లు కంపెనీ యొక్క వ్యాపారాన్ని అత్యున్నత వృత్తిపరమైన నైతిక ప్రమాణాలతో, ఆర్థిక సమగ్రత మరియు చట్టబద్ధంగా నిర్వహించాలి.

మనలో చాలామందికి సమయం చాలా విలువైనది మరియు తీరిక లేకుండా ఉంటాము, కానీ మనం కాస్త సమయం తీరిక చేసుకొని ఈ మెటీరియల్‌లో ఉన్న నాణ్యతా ప్రమాణాలను మీ వ్యాపారంలో పాటించినప్పుడే CBC సమర్థవంతంగా మారుతుంది. CBC లోని అంశాలు ఏమైనా అస్పష్టంగా ఉన్నా లేదా మీరు ఉన్న పరిస్థితులలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, మీ యొక్క సమస్యలను నేరుగా మీ సూపర్‌వైజర్, మానవ వనరుల ప్రతినిధి, కార్పోరేట్ కంప్లయెన్స్ డైరెక్టర్ కార్పోరేట్ కంప్లయెన్స్ డైరెక్టర్‌లతో చర్చించవచ్చు. మీరు ప్రపంచంలోని ఏ ప్రాంతం నుంచైనా టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కానీ లేదా వెబ్‌సైట్ ద్వారా కానీ అలయెన్స్ వన్ యొక్క కంప్లయెన్స్ హెల్ప్‌లైన్ సంప్రదించవచ్చును.

మన నైతిక వ్యాపార ప్రవర్తన మరియు కంప్లయెన్స్ శిక్షణ క్రింది స్థాయి విజయానికి తోడ్పడలేవనే భావన తప్పు. ఒకవేళ AOI, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని యొక్క డైరెక్టర్ల, అధికారుల, ఉద్యోగుల మరియు ఏజెంట్ల యొక్క ప్రవర్తన వలన ఈ మార్గదర్శకాలలో ఉన్న ప్రమాణాలను సాధించలేకపోయినా లేదా అధిగమించడంలో విఫలమైనా, ఆ వైఫల్యం కంపెనీని ఆర్థికంగా దెబ్బతీసి, వ్యక్తులకు హానీ చేయడమేకాక మొత్తంగా AOI యొక్క అత్యంత విలువైన సంపద అయిన దాని ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. అత్యంత విలువైన ఈ కార్పోరేట్ సంపదను నిర్వహించడం అనేది మన విజయాలను కొనసాగించడానికి అతి ముఖ్యమైనది మరియు మనందరమూ పంచుకోవాల్సిన సమష్టి బాధ్యత.



మన భవిష్యత్తు అనుమానం లేకుండా మరింత పోటీ కలిగిన వాతావరణాన్ని తీసుకువస్తుంది మరియు మనం తప్పనిసరిగా దాని యొక్క సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి; కాకపోతే మనం మన వ్యాపారానికి మూల స్థంభం లాంటి నైతిక ప్రవర్తనా ప్రమాణాల స్థాయి తగ్గకుండా వ్యాపార నిర్వహణకు సిద్ధంగా ఉండాలి.

# విషయ సూచిక

## పరిచయం


మన పాలసీ గురించి ....... 1

ఏ చట్టం వర్తిస్తుంది....... 2

అలయెన్స్ వన్ ఇంటర్నేషనల్ మరియు మీరు ....... 2

నాన్-రీటైలేషన్....... 3

కంప్లయన్స్ హెల్ప్‌లైన్....... 3


## మన కంపెనీతో పనిచేయడం

## పాలసీలు


వ్యక్తిగత ఏకాంతం ....... 4

ప్రయోజనాల వైరుధ్యం....... 5

సెక్యూరిటీల ట్రేడింగ్....... 5

కార్పోరేట్ అవకాశాలు ....... 7

లంచం మరియు అవినీతి ....... 7

ప్రభుత్వ అధికారులకు బహుమతులు, రవాణా మరియు వినోదాల కొరకు చెల్లింపులు ....... 11

రాజకీయ కార్యకలాపం మరియు చందాలు....... 13

ప్రైవేట్ కస్టమర్లు మరియు సప్లయర్లకు బహుమతులను అందజేయడం/స్వీకరించడం....... 13

స్వచ్ఛంద విరాళాలు మరియు కార్పోరేట్ ప్రాయోజితాలు ....... 14

బయటి సంస్థల ఏజెంట్స్ వాడకం....... 14

బయట ఉద్యోగం, వ్యాపార ఆసక్తులు మరియు పెట్టుబడులు....... 15

సాఫ్ట్‌వేర్ ఉపయోగం....... 15

గోప్యత ....... 15




ఆర్థిక నివేదికలలో ఖచ్చితత్వం.....16
ప్రజలకు సమాచారం.....17
పరిహారం మరియు ప్రయోజనాలు.....17
వివక్షత లేకపోవడం, సమాన అవకాశాలు, మరియు వేధింపులు లేకపోవడం.....17
తప్పుడు చర్యలపై పరిశోధనా సహకారం.....18
రికార్డుల నిర్వహణ.....19

## మన వాతావరణంలో పనిచేయడం

మాదక ద్రవ్యాలు లేని పనిప్రదేశం.....19
ఆరోగ్యం మరియు భద్రత.....19
బాలకార్మికులు, కట్టుబానిసత్వం మరియు ఇతర మానవ హక్కులు.....20
పర్యావరణ నిబంధనలు.....20

## మార్కెట్ ప్రదేశంలో పనిచేయడం

బహిష్కార వ్యతిరేకం.....21
మోసానికి సంబంధించి ఫెడరల్ క్రిమినల్ చట్టాలు.....21
పౌరుని బాధ్యత.....21
అక్రమ ద్రవ్య చెలామణి.....21
నమ్మకద్రోహం మరియు సక్రమపోటీ.....22
వ్యాపార మంజూరులు.....25
షిప్పింగ్ చట్టాలు & కస్టమ్స్.....25

## ముగింపు & సంగ్రహణ

మన పాలసీ క్లుప్తంగా.....26



# మన విధానం గురించి

AOI వద్ద మన కీలక విలువలలో ఒకటి సమగ్రత పట్ల అంకితభావం. మనం వ్యాపారం ఎలా చేస్తాం, ఇతరులతో ఎలా వ్యవహరిస్తాం అనేదే ఇతర ప్రపంచానికి కంపెనీని గురించి తెలియజేస్తుంది. మన షేర్‌హోల్డర్స్, కస్టమర్లు మరియు సప్లయర్లకు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన ఉద్యోగులందరికీ మనం నివసించే సమూహాలలో మరియు పనిచేసే ప్రాంతాలలో AOI వారి సిబ్బంది యొక్క సమగ్రత మరియు అత్యున్నత ప్రమాణాలతో కూడిన వ్యాపార ప్రవర్తనకు మారుపేరుగా ఉందని తెలియడం చాలా ముఖ్యం.

నైతిక ప్రవర్తన అంటే చట్టాలను పాటించడం కంటే ఎక్కువేకావచ్చు. కానీ అది చట్టాలతోనే మొదలవుతుంది-- మీ ప్రాంతానికి చెందిన చట్టాలను గురించి తగినంత విజ్ఞానాన్ని సమకూర్చుకోవడం అనేది మీకున్న ఒక బృహత్తర బాధ్యత మరియు మీ ప్రత్యేక విధులు మరియు బాధ్యతలలో ఈ ప్రవర్తనను గుర్తించడం మరియు న్యాయపరమైన మరియు నైతిక ప్రశ్నలు ఉత్పన్నమైన పక్షంలో న్యాయ సలహా కోరడం ఉంటాయి. మన అత్యున్నత నైతిక ప్రవర్తనకు కట్టుబడి ఉండడానికి కావల్సిన ప్రయత్నాలు చేయడం యాజమాన్యం యొక్క బాధ్యత. ఇందుకోసం CBC కి అవసరమైన అంశాలను స్పష్టంగా పేర్కొనడం మరియు తద్వారా వ్యక్తులందరికీ సమానంగా వర్తింపజేయడం ద్వారా సహాయం అందించడానికి ప్రయత్నం చేయాలి.

CBC యొక్క ఉద్దేశం ఏమిటంటే కంపెనీ యొక్క సాధారణ విధానాలను సమగ్రంగా చెప్పడం మరియు ఇబ్బంది గల ప్రదేశాలలో సరైన ప్రవర్తన ఉండేలా మార్గదర్శకం కల్పించడం మీ యొక్క వృత్తిపరమైన మరియు వ్యక్తిగత ప్రవర్తనకు సంబంధించి కంపెనీ యొక్క సాధారణ ఆకాంక్షలను గురించి వివరిస్తుంది. అంగీకారయోగ్యం కాని లేదా అక్రమమైన ప్రతీ ప్రవర్తననూ CBC వివరించబోదు. ఎందుకంటే ఇక్కడ చర్చించని ఒక ప్రత్యేక ప్రవర్తనకు అర్థం అది అంగీకార యోగ్యం అనీ మరియు/లేదా చట్టబద్ధమనీ అర్థం కాదు. కంపెనీ ద్వారా ప్రతీ డైరెక్టర్, అధికారి, ఉద్యోగి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ ఏజెంటు అర్థం చేసుకోవడానికి ఒక మంచి ప్రయత్నం చేయడం మరియు AOI విధానాలను మరియు వర్తించే చట్టాలను మనసావాచా పాటించాలని ఆశించబడుతుంది.

మీరు ఎదుర్కొనే ప్రతీ పరిస్థితినీ పరిష్కరించడం అసాధ్యం. చివరగా, మనం అంకితభావంతో సరైన మార్గంలో మన వ్యాపారాన్ని నిర్వహించుకోవడానికి ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలి మరియు సరైన ప్రవర్తన ఏదో అనే సందిగ్ధతలో ఉన్నప్పుడు మన సహచర సిబ్బంది మరియు కౌన్సిల్ సలహాలను స్వీకరించాలి. కొన్ని పరిస్థితులలో సందర్భం మరింత సంక్లిష్టంగా ఉండి అదనపు మార్గదర్శకం అవసరం కావచ్చు. బో కార్పొరేట్ కంప్లయెన్స్ డైరెక్టర్ ("CCD") లను ఈ సలహా కోసం నియమించారు. CBC లో పరిష్కరించలేని ఒక సమస్య ఉత్పన్నమైనపుడు వెంటనే అతడు/ఆమె వారి సూపర్‌వైజర్‌కు, అలయెన్స్ వన్ కంప్లయెన్స్ హెల్ప్‌లైన్ (ఈ మ్యాన్యువల్‌లోని "కంప్లయెన్స్ హెల్ప్‌లైన్" చూడండి) లేదా CCD కు తెలియజేయడం ప్రతి ఒక్కరి యొక్క బాధ్యత.

CBC అనేది AOI ద్వారా ఏర్పాటు చేయబడిన ఒక కంప్లయన్స్ ప్రోగ్రాం. అది CCD మరియు CCM ద్వారా నిర్వహించబడుతుంది. అయినప్పటికి కార్పొరేట్ డిపార్టుమెంట్ సాధారణంగా ఇతర డిపార్టుమెంట్లు అనగా ఆర్థిక, న్యాయ, మానవ వనరులు మరియు కార్పొరేట్ ఆడిట్ మరియు సర్వీసులతో మమేకమై సాధ్యమైన సందేహాలు నివృత్తి చేస్తూ విధులను నిర్వహిస్తుంది.



దయచేసి ఈ CBC ని ఒక సౌకర్యవంతమైన ప్రదేశంలో ఉంచుకోండి అందువల్ల దానిని భవిష్యత్తులో రెఫర్ చేయవచ్చు అదనపు కాపీలను సులభంగా AOI యొక్క వెబ్‌సైట్ (www.aointl.com) నుంచి లేదా AOI ఇంట్రానెట్ నుంచి పొందవచ్చు.

## ఏ చట్టం వర్తిస్తుంది?

AOI ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలలో వ్యాపారాలను నిర్వహిస్తుంది మరియు మా ఉద్యోగులు వివిధ దేశాల యొక్క పౌరులు. ఇంకా, కంపెనీ యొక్క ప్రధాన వ్యాపారం అంతర్జాతీయ వాణిజ్యంలో వివిధ ఉత్పత్తులను రవాణా చేయడం. తత్ఫలితంగా, మా కార్యకలాపాలు చాలా దేశాలు, ప్రావిన్సులు, రాష్ట్రాలు మరియు మున్సిపాలిటీల చట్టాలను పాటించాలి.

***AOI*** అమెరికాలో ఏర్పాటు చేయబడింది కాబట్టి, తరచుగా అమెరికా సంయుక్త రాష్ట్రాల యొక్క చట్టాలను ప్రపంచవ్యాప్తంగా మేము నిర్వహించే వ్యాపారాలకు మరియు మా ఉద్యోగుల యొక్క వ్యాపార కార్యకలాపాలకు వారు ఏ దేశంలో నివసిస్తున్నా లేదా పని చేస్తున్నా సరే వర్తింపజేయడం జరుగుతుంది. అదే విధంగా, ఇతర దేశాలు కూడా వారి స్వంత చట్టాలను వారి స్వంత పౌరుల కోసం మరియు సంస్థల కోసం వారి దేశాల సరిహద్దులను దాటి, ***AOI*** యొక్క అనుబంధ సంస్థల లాంటి వాటికోసం వర్తింపజేయాలనుకోవచ్చు, అందువలన, వివిధ దేశాల యొక్క చట్టాలు రకరకాలుగా విభిన్నంగా ఉండవచ్చు, మరియు ఒక్కోసారి రెండు మరియు ఎక్కువ దేశాల యొక్క వర్తించే చట్టాల మధ్య వైరుధ్యాలు ఏర్పడవచ్చు. మీరు అలాంటి వైరుధ్య పరిస్థితిని ఎదుర్కొనేటట్లయితే, కంపెనీ యొక్క న్యాయ నిపుణులను సంప్రదించి ఈ వైరుధ్యాన్ని సరైన రీతిలో పరిష్కరించడం చాలా ముఖ్యం.

## అలయన్స్ వన్ ఇంటర్నేషనల్ మరియు మీరు

సంబంధించి ఎంక్వయిరీ చేయడానికి లేదా వర్తించే చట్టాలను గురించి వివరణలను కోరడానికి లేదా వ్యాపార నిర్వహణకు సంబంధించి సమస్యలను పరిష్కరించుకోవడానికి, మీరు మీ యొక్క తర్వాతి అధికారితో లేదా నేరుగా CCD తో మాట్లాడాలని కోరుకోవచ్చు. ఏ ఉద్యోగి, అధికారి డైరెక్టర్, లేదా ఏజెంటు CCD లేదా DCCలను సంప్రదించడానికి ప్రోత్సహించబడతారు మరియు అనుమతించబడతారు ఇందుకోసం వారి అధికారుల మరియు పర్యవేక్షకుల నుంచి ఎటువంటి అనుమతులూ అవసరం లేదు.

స్థానిక కంప్లయెన్స్ మేనేజర్ స్థానిక ఉద్యోగ సమస్యలకు సంబంధించిన సందేహాలను మరియు ఇతర సంబందిత అంశాలను పరిష్కరిస్తారు; అంతేకాకుండా కంపెనీ వనరులను ఏ విధంగా ఉపయోగించాలో అనువదింపబడిన కంప్లయన్స్ మెటీరియల్‌కు సంబంధించిన అంశాలను ఎలా వర్తింపచేయాలో తెలియచేస్తారు.

కార్పోరేట్ కంప్లయెన్స్ డైరెక్టర్
అలయన్స్ వన్ ఇంటర్నేషనల్, ఇంక్.
ఫోన్: +1 919-379-4300
ఇమెయిల్: compliance@aointl.com

ఉద్యోగులు, అధికారులు, డైరెక్టర్లు మరియు ఏజంట్లు చట్టం అతిక్రమణకు సంబందించిన రిపోర్ట్స్ అందచేయాలి లేక AOI CBC గురించి అవగాహన కలిగించాలి.

?

### మీకు తెలుసా?

స్థానిక ఉద్యోగి స్థానికంగా కంప్లయన్స్ సంబంధించి ఏర్పడే ఆందోళనలు మరియు సమస్యలను పరిష్కరించి కంప్లయన్స్ వనరులను

# నాన్-రీటైలేషన్

AOI ఒక నాన్-రిటాలియేషన్ పాలసీ అందులో మీరు రిటైల్డ్ ఏజంటుగా ఏర్పడిన సంబంధిత అంశాల నుండి విశ్వాసంతో మిమ్మల్ని కాపాడగలుగుతుంది.

## కంప్లయన్స్ హెల్ప్‌లైన్

మీరు మంచి విశ్వాసంతో వ్యవహరిస్తున్నంత కాలం, మీరు ఎలాంటి ప్రశ్నలనైనా లేవనెత్తడం లేదా ఎటువంటి భయం లేకుండా న్యాయపరమైన మరియు నైతికత అంశాలకు సంబంధించి మీ ఇబ్బందులను తెలపడం చేయవచ్చని మీరు తెలుసుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఇందుకుగాను మీరు తూలనాడటం లేదా ఉద్యోగాన్ని కోల్పోవడం గానీ జరగదు. “మంచి ఉద్దేశం” అంటే మీరు కరెక్టే అని కాకపోవచ్చు కాకపోతే మీరు నిజం చెబుతున్నారనీ మరియు అది మీరు అర్థం చేసుకున్నారనీ అర్థం. మీరు చట్టాన్ని అతిక్రమించడానికిగాను మీపై వత్తిడి తెచ్చారని లేదా ప్రోత్సహించబడుతున్నారనీ మీరు భావిస్తే, లేదా ఏ విషయమైనా చట్టం యొక్క అతిక్రమణ అని మీరు భావించినా, దాన్ని తక్షణమే కంపెనీ యొక్క దృష్టికి తప్పనిసరిగా తేవాలి. మంచి ఉద్దేశ్యంతో ఏమైనా CBC యొక్క అతిక్రమణలను తమ దృష్టికి తెచ్చిన వారికి వ్యతిరేకంగా ఏ డైరెక్టర్, అధికారి, ఉద్యోగి, లేదా ఏజెంట్ వ్యవహరించినా లేక తీవ్రమైన చర్యలు తీసుకున్నా అది CBC యొక్క అతిక్రమణగా భావించబడుతుంది. ఏదైనా సమస్యను నివేదించిన వారికి వ్యతిరేకంగా వ్యవహరించిన డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు లేదా ఏజెంట్లు క్రమశిక్షణా చర్యలకు గురికాబడతారు, ఇవి ఉద్యోగం నుంచి తొలగించడం కూడా ఉండవచ్చు.

అదనంగా, మరియు మీరు కోరుకుంటే, అనామకులుగా, మీ యొక్క ప్రశ్నలను లేదా ఇబ్బందులను అలయెన్స్ వన్ కంప్లయెన్స్ హెల్ప్‌లైన్ మార్గం ద్వారా తెలియజేయవచ్చు. ప్రశ్నించే రీతిలో ఉన్న అకౌంటింగ్, అంతర్గత అకౌంటింగ్ కంట్రోల్స్, మరియు ఆడిటింగ్ అంశాలకు సంబంధించి అలయెన్స్ వన్ వ్యాపార నియమావళిలో ఉన్న అంశాల గురించి మీ ప్రశ్నలు లేవనెత్తడానికి, ఇబ్బందులను తెలియజేయడానికి లేదా అంశాలను స్పష్టపరచుకోవడానికి రోజుకు 24 గంటలు, వారానికి ఏడు రోజులు అందుబాటులో ఉన్న ఒక సులభమైన మార్గం.

మిమ్మల్ని అమలుకు సంబంధించిన అంశాలను కంపెనీ దృష్టికి తేవడానికి ప్రోత్సహిస్తారు మరియు ఇది మీరు మీ పేరు తెలపకుండానే తెలియజేయవచ్చు. మిమ్మల్ని గుర్తించడానికి లేదా మీరు ఏ నెంబర్ నుంచి కాల్ చేశారో తెలుసుకోవడానికి ఎటువంటి రికార్డులు గానీ లేదా సాధనాలు గానీ ఉండవు. ఎప్పుడయితే మీరు కంప్లయెన్స్ హెల్ప్‌లైన్ కాల్ చేసినపుడు, మీరు చార్లెట్, NC లోని గ్లోబల్ కంప్లయెన్స్ సర్వీసెస్‌కు కనెక్ట్ అవుతారు అక్కడ మీ యొక్క కాల్‌ను ఒక కమ్యూనికేషన్స్ స్పెషలిస్టులు నిర్వహిస్తారు.



కమ్యూనికేషన్స్ స్పెషలిస్టులు మిమ్మల్ని పలకరించి ఆమె/అతను మీకు ఎలా సహాయం చేయగలరో అడుగుతారు. మీ కాల్‌కు కారణం చెప్పిన తర్వాత, కమ్యూనికేషన్స్ స్పెషలిస్టుల ద్వారా మీ కాల్ యొక్క ఉద్దేశానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరిస్తారు. మీకు ఒక కేస్ నెంబర్ ఇవ్వబడుతుంది మరియు అంగీకారయోగ్యమైన తిరిగి కాల్ చేసే తేదీ ఇవ్వబడుతుంది.

గ్లోబల్ కంప్లయెన్స్ సర్వీసెస్ ద్వారా ఒక నివేదిక తయారు చేయబడుతుంది మరియు అది అలయెన్స్ వన్ కంప్లయెన్స్ మేనేజర్‌కు పంపుతారు (ఒక కంపెనీ ఉద్యోగి). కంప్లయెన్స్ మేనేజర్ మీ ఇబ్బందిని సమీక్షించి, మిమ్మల్ని సంప్రదిస్తారు, అవసరమైతే, తగిన పరిశోధనను ప్రారంభిస్తారు. మీ గుర్తింపు వెల్లడి కాకూడదని కోరుకున్న కేసులలో, గ్లోబల్ కంప్లయెన్స్ సర్వీసెస్ పరిశోధనల యొక్క ఫలితాలను మీరు అంగీకరించిన ఫాలో అప్ తేదీ లోపు తెలియపరుస్తుంది.
మీరు మీ ఇబ్బందులను మరియు ప్రశ్నలను లేవనెత్తడానికి **కంప్లయెన్స్ హెల్ప్‌లైన్** వినియోగించుకోవడానికి ప్రోత్సహిస్తారు. మీ యొక్క మద్దతు మరియు సహకారం లేకుండా అలయెన్స్ వన్ ఈ అత్యున్నత స్థాయి వ్యాపార ప్రవర్తనా ప్రమాణాలను సాధించలేదు.

ఇండియా కంప్లయెన్స్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు చేయటానికి మొదట 000 -117 నంబరు డయల్ చేయాలి ఆ తరువాత 855-209-1581 డయల్ చేయాలి. కాల్ చేయడానికి సంబంధించిన సూచనలు మరియు సలహాలు అలయెన్స్ వన్ ఆఫీసుల వద్ద సమాచార బాక్స్‌లలో మరియు అన్ని ఫ్యాక్టరీల వద్ద ఆంగ్లము మరియు స్థానిక కంప్లయెన్స్ మేనేజర్లు లేదా మానవ వనరుల ప్రతినిధుల వద్ద స్థానిక భాషలలో లభిస్తాయి. అదనంగా, కంప్లయెన్స్ హెల్ప్‌లైన్ ఇంట్రానెట్ ద్వారా aoicompliancehelpline.alertline.com వద్ద పొందవచ్చు.

ఒక నివేదిక హెల్ప్‌లైన్ నిర్వహించే స్వతంత్ర సంస్థ ద్వారా తయారు చేయబడుతుంది, మరియు నివేదిక అలయన్స్ వన్ CCD కు పంపబడుతుంది. CCD పరిస్థితులను సమీక్షించి తగిన విచారణ ప్రారంభించటానికి వీలుంటుంది. మీరు మీ సంప్రదింపు సమాచారాన్ని అందించి ఉన్నట్లైతే అవసరమైనప్పుడు, CCD లను మీరు సంప్రదించవచ్చు. ఒకవేళ మీరు / మీ పేరు బహిర్గతం కాకూడదనుకుంటే, స్వతంత్ర మూడవ పార్టీ హెల్ప్‌లైన్ ద్వారా ఆ సమాచార ఫలితాలను క్రమ పద్ధతిలో పొందవచ్చు మరియు మీరు అంగీకరించిన తేదీన మరల తిరిగి కాల్ చేసినప్పుడు మీరు స్పందించే క్రమంలో అనుసరణ విచారణ ఫలితాలు తెలియచేయబడతాయి.

## వ్యక్తిగత ఏకాంతం

?

మీకు తెలుసా?

**కంప్లయన్స్ హెల్ప్‌లైన్**ఒక స్వతంత్ర మూడవ పార్టీ ద్వారా నిర్వహించబడుతుంది, మీరు వ్యక్తిగతంగా టెలిఫోన్ లేక ఇంటర్నెట్ మాధ్యమంగా రిపోర్టు చేయవచ్చు

## మన కంపెనీ కొరకు పనిచేయడం

ఉద్యోగుల యొక్క వ్యక్తిగత ఏకాంతాన్ని తీవ్రంగా రక్షించాలి అనేది కంపెనీ యొక్క విధానం. ఇందుకోసం:

- మీరు వర్తించే అన్ని రకాల డేటా సంరక్షణ చట్టాలు, నిబంధనలు మరియు ఒప్పందాలను పాటించాల్సి ఉంది. ఉదాహరణకు యునైటెడ్ స్టేట్స్ వ్యక్తిగత ఏకాంత చట్టాలు ముఖ్యంగా వ్యక్తుల యొక్క వైద్య, ఆర్థిక, మరియు వినియోగదారుల సమాచారం మరియు పిల్లల గురించిన సమాచారాన్ని సంరక్షించాలని సూచిస్తాయి. యూరోపియన్ యూనియన్ ఏకాంత నిర్దేశకాలు వ్యక్తుల యొక్క వైద్య మరియు ఆరోగ్య సమాచారాన్ని దృఢంగా సంరక్షించడం, జాతి లేదా తెగల ఆవిర్భావ, రాజకీయ అభిప్రాయాలు, మతపరమైన లేదా తత్వశాస్త్ర నమ్మకాలు, ట్రేడ్ యూనియన్‌కు సంబంధించిన సమాచార వెల్లడిని



ఒప్పుకోవు లేదా వ్యక్తుల యొక్క లైంగిక జీవన విధానాన్ని కూడా గోప్యంగా ఉంచాలని నిర్దేశిస్తాయి.

- ఏకాంత పరిరక్షణకు సంబంధించిన చట్టాలు వివరణాత్మకమైనవి మరియు సంక్లిష్టమైనవి కాబట్టి మీరు ఏదైనా డేటాబేస్‌ను ఏర్పాటు చేయడం లేదా సవరించడం చేసే సమయంలో దీని ద్వారా కంపెనీ సమాచారాన్ని సేకరించడం, ఉపయోగించుకోవడం, లేదా ఏదైనా వ్యక్తి సమాచారాన్ని వెల్లడి చేయడం లేదా వ్యక్తి యొక్క ఆర్థిక, ఆరోగ్య లేదా వైద్య పరిస్థితి, జాతి లేదా తెగ పుట్టుక, రాజకీయ భావనలు, మతం లేదా తత్వపర విశ్వాసాల, ట్రేడ్ యూనియన్ సభ్యత్వం, లేదా లైంగిక జీవన విధానం లేదా ఏదైనా ఇతర సున్నితమైన వ్యక్తిగత సమాచారం వెల్లడికి ముందు కంపెనీ కౌన్సిల్‌ను తప్పనిసరిగా సంప్రదించాలి.

- ఒక సాధారణ నియమంగా, కంపెనీ ఎంతవరకైతే వ్యక్తుల యొక్క వ్యక్తిగత సమాచారానికి చేరుకోగలదో, ఆ సమాచారాన్ని కేవలం నిర్దిష్ట అవసరాలకు మాత్రమే, అనుమతించబడిన ప్రయోజనాల కోసం మాత్రమే వినియోగించాలనీ మరియు చట్టాల రీత్యా అవసరమైతే తప్ప న్యాయ నిపుణుల సలహా లేకుండా వెల్లడి చేయరాదని కంపెనీ విధానం. మరియు చీఫ్ లీగల్ ఆఫీసర్ లేదా CCDని సంప్రదించకుండా వెల్లడించరాదు. అయితే కంపెనీ పరికరాలు మరియు సిస్టమ్‌లు ఉపయోగించి చేయబడ్డ కమ్యూనికే ప్రయివేట్ కాదు, మరియు అనువర్తించే చట్టం ద్వారా వాటిని యాక్సెస్ చేసుకునేందు, సమీక్షించేందుకుమరియు మొత్తంకమ్యూనికేషన్‌ని ఉపయోగించుకునేందుకు,రికార్డులు మరియు సమాచారం సృష్టించడం, ప్రసారం మరియు కంపెనీవనరులను ఉపయోగించి నిల్వ చేయడంకొరకు అన్ని హక్కులు దఖలు పడి ఉంటాయి. కంపెనీ యొక్క పాలసీలకు సంబంధించిన అదనపు సమాచారం ఇంట్రానెట్ పొందుపరచబడింది.

# వ్యక్తిగత ఏకాంతం

కొనసాగింపు)

- ఏదైనా ఏకాంత విధానాన్ని తయారు చేసే ముందు, ఇంటర్నెట్ లేదా ఇతరత్రా వినియోగానికి ముందు మరియు ఏదైనా విధానాన్ని ఎంపిక చేసే ముందు తగువిధమైన విధానాలను తప్పక సంప్రదించాలి.

# ప్రయోజనాల వైరుధ్యం

ఒక వ్యక్తి యొక్క ప్రైవేటు ప్రయోజనాలకు ఏవిధంగానైనా కంపెనీ ప్రయోజనాలు విఘాతం కలిగించినా లేదా కలిగిస్తాయి అనిపించినా కూడా ప్రయోజనాల వైరుధ్యం సంభవిస్తుంది. ఒక డైరెక్టర్, అధికారి, ఉద్యోగి, లేదా ఏజెంట్ ఏమైనా చర్యలు చేపట్టినా, లేదా వారి యొక్క ప్రయోజనాలు అతను/ఆమె విధుల నిర్వహణ నిష్పాక్షికంగా మరియు సమర్థవంతంగా చేయలేకపోయినా తలెత్తుతుంది. ప్రయోజనాల వైరుధ్యం కంపెనీ యొక్క డైరెక్టర్, అధికారి, ఉద్యోగి లేదా ఏజెంటు లేదా వారి కుటుంబ సభ్యులు వారి స్థానం వలన అసంగత వ్యక్తిగత ప్రయోజనాలను పొందినా కూడా తలెత్తుతుంది. క్రింద ఇచ్చిన అంశాలు మీరు ఎదుర్కొనే ప్రత్యేక పరిస్థితులను వివరిస్తాయి.

సంభావ్య వైరుధ్య ఆసక్తులు మరియు సంబంధిత పార్టీ లావాదేవీలను రాతపూర్వకంగా CCDCCO లేదా CLOకు వెల్లడించాలి మరియు కంపెనీ పాలసీ ప్రకారం సరిగ్గా డాక్యుమెంట్ చేయాలి. వైరుధ్య ఆసక్తికలిగి ఉండటం అనేది వెల్లడించకుండా ఉంటే మన వ్యాపార ప్రవర్తనా నియమావళిని వెల్లడించాన్ని ఉల్లంఘించినట్లుగా భావించబడుతుంది.

# సెక్యూరిటీల ట్రేడింగ్

AOI తో వ్యాపారం నిర్వహిస్తున్న క్రమంలో మీరు, కంపెనీ లేదా ఇతర సంస్థలకు చెందిన మామూలుగా పెట్టుబడి పెట్టే ప్రజలకు అందుబాటులో లేని ముఖ్యమైన సమాచారం కలిగి ఉండవచ్చు ("మెటీరియల్ నాన్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్"). మీరు ఈ మెటీరియల్ నాన్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ యొక్క గోప్యతను నిర్వహించాలి మరియు ఈ సమాచారానికి సంబంధించిన ఇతర కంపెనీల యొక్క సెక్యూరిటీల అమ్మకం లేదా కొనుగోలుకు ప్రయత్నించరాదు, లేదా సమాచారం గురించి మరెవరినైనా ఆకట్టుకోవడం కొరకుఉపయోగించరాదు.

చాలా దేశాల చట్టాలు, మరీ ముఖ్యంగా అమెరికన్ చట్టాలు, మీరు మెటీరియల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ కలిగిన సమయంలో కంపెనీ లేదా ఇతర సెక్యూరిటీల క్రయ విక్రయాలను నిషేధిస్తాయి. కంపెనీ విధానం ప్రకారం మరియు అమెరికన్ చట్టాల ప్రకారం, సమాచారం ఇలా అయితే మెటీరియల్ అవుతుంది:

- ఒక మాదిరి పెట్టుబడిదారుడు ఒక సెక్యూరిటీ యొక్క ట్రేడ్‌ను నిర్వహించడానికి ఈ సమాచారాన్ని కీలకంగా భావించే అవకాశం స్థిరంగా ఉన్నా; లేదా
- సమాచారం ప్రజలకు తెలియబరిస్తే, కంపెనీ సెక్యూరిటీల మార్కెట్ ధరను ప్రభావితం చేసే అవకాశం ఉన్నా.

ఇన్ఫర్మేషన్ అది భవిష్యత్తుకు సంబంధించినదైనా, ఊహాత్మక లేదా ఆకస్మిక సంఘటనలు మరియు పబ్లిక్‌తో అందుబాటులోకి వచ్చి కీలకంగా మారుతుందని తెలిసినా అది మెటీరియల్‌గా పరిగణించబడుతుంది. మెటీరియల్ సమాచారం



సానుకూలమైనదీ కావచ్చు లేదా వ్యతిరేకమైనదీ కావచ్చు. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ కానిది కూడా, ఆ కంపెనీలు తమ స్టాక్‌లను పబ్లిక్‌గా ట్రేడింగ్ జరుపకపోయినా సరే,

అవుట్‌స్టాండింగ్ బాండ్లు లేదా బ్యాంకు లోన్లు ఉంటే అది మెటీరియల్ కావచ్చు. అందువలన, వాస్తవాలను మరియు పరిస్థితులను బట్టి, సమాచారం వీటిని కలిగి ఉన్నది మెటీరియల్ కావచ్చు, కానీ ఇది వీటికి మాత్రమే పరిమితం కాబోదు:

కాగల లేదా వాస్తవికమైనవి

- ఆదాయాల ప్రకటనలు లేదా అంచనాలు, లేదా అంతకుముందు విడుదల చేసిన ప్రకటనల లేదా అంచనాలలో మార్పులు;
- ఆర్థిక ఫలితాలు;
- నిరర్థక రుణాల మాఫీలు మరియు నిరర్థక రుణాల రిజర్వులకు జమలు;
- ఆపరేషన్ల విస్తరణ లేదా కుదింపు;
- కొత్త ఉత్పత్తులు, ఆవిష్కరణలు లేదా అన్వేషణలు;
- భారీ వ్యాజ్యాలు లేదా ప్రభుత్వ చర్యలు;
- విలీనాలు, సేకరణలు, టెండర్ ఆఫర్లు, జాయింట్ వెంచర్లు లేదా ఆస్తులలో మార్పులు;
- విశ్లేషకుల సిఫార్సులలో లేదా రుణ రేటింగులలో మార్పులు;
- కంపెనీ యొక్క సెక్యూరిటీలకు సంబంధించి పరిణామాలు (ఉదా. సీనియర్ సిటిజన్లకు తప్పనిసరి, రిడంప్షన్ కోసం సెక్యూరిటీలను కాల్ ఆఫ్ చేయడం, రీ పర్చేస్ ప్లాన్లు, స్టాక్ స్ప్లిట్లు, డివిడెండ్లలో మార్పులు, సెక్యూరిటీ హోల్డర్స్ యొక్క హక్కులలో మార్పులు లేదా అదనపు సెక్యూరిటీల పబ్లిక్ లేదా ప్రైవేట్ అమ్మకాలు);
- కంపెనీ యొక్క నియంత్రణాధికారాలలో మార్పులు లేదా అసాధారణమైన యాజమాన్య మార్పులు;
- అసాధారణ రుణ సేకరణ;
- లిక్విడిటీ సమస్యలు; మరియు
  ఆడిటర్లలో మార్పులు లేదా ఆడిటర్ నోటిఫికేషన్ తద్వారా కంపెనీ ద్వారా ఆడిట్ రిపోర్ట్ పైన ఆధారపడే పరిస్థితి లేకపోవడం

**?**

## మీకు తెలుసా?

సాధారణ విధులు విషయంలో మీరు కంపెనీ స్టాక్ కొనుగోలు లేదా విక్రయి నిర్ణయం తీసుకోవడానికి అనుమతి లేదు. "అంతర్గత వర్తకం" గురించి మరింత తెలుసుకోవడానికి కంపెనీ అంతర్గత వర్తక పాలసీ యొక్క విధానాన్ని ఇంటర్నెట్ పేజీలో కూడా పొందవచ్చు.

మీరు అలాంటి నాన్ పబ్లిక్ సమాచారాన్ని మీతో కలిగి ఉన్నపుడు కంపెనీ స్టాకులు లేదా ఇతర సెక్యూరిటీలను ట్రేడ్ చేయకూడదు. ఈ నిషేధాలు కంపెనీ యొక్క 401(k) ప్లాన్‌తో కలుపుకొని ఉంటాయి, అంటే భవిష్యత్ కాంట్రిబ్యూషన్లను మళ్లింపు చేయాలని ఎంపిక చేసుకోవడం లేదా ప్రస్తుత అకౌంట్ బ్యాలెన్సును రీ అలైన్ చేయడం అవి AOI స్టాకుల యొక్క క్రయ విక్రయాలకు (ఉద్దేశపూర్వకంగా లేదా అలా కాకుండా) దారితీయడం వంటివి. అదనంగా, మీరు నాన్ పబ్లిక్ సమాచారాన్ని మీతో కలిగి ఉన్నపుడు స్టాక్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవడాన్ని నిషేధింపబడతారు.



## సెక్యూరిటీ ట్రేడింగ్ (కొనసాగింపు)

ఒకవేళ [illegible] సమాచారం ఇతర కంపెనీకి చెందినదైతే (ఉదాహరణకు, ఒక విలీన సందర్భంలో), మీరు ఆ కంపెనీ స్టాకులు కూడా ట్రేడ్ చేయలేరు. ట్రేడింగ్‌తో పాటు మీరు [illegible] సమాచారాన్ని మీతో కలిగి ఉన్నపుడు, ఆ సమాచారాన్ని మరొకరితో ప[illegible] ("ఉప్పందించడం") ఆ సమాచారాన్ని అతను దుర్వినియోగపరచగలడు అని తెలిసి ఉన్నా లేదా దుర్వినియోగపరచగలడని నమ్మకం ఉన్నా, ఆ సమాచారంతో అతను సెక్యూరిటీలలో ట్రేడింగ్ జరిపినా లేదా ఇతరులకు చెప్పడం

ద్వారా ట్రేడ్ చేయించినా అది చట్ట వ్యతిరేకం మరియు కంపెనీ యొక్క ఇన్‌సైడర్ ట్రేడింగ్ విధానం యొక్క ఉల్లంఘన, అలాగే అది CBC యొక్క ఉల్లంఘన క్రిందికి వస్తుంది. ఇది ఆ "ఉప్పందించిన వ్యక్తి" (టిప్పీ) ఇన్‌సైడర్‌కు సంబంధీకుడైనా కాకపోయినా లేదా ఒక సంస్థ అయినా, ట్రస్ట్ లేదా ఒక కార్పోరేషన్ అయినా, మీరు ఆ టిప్పీ నుంచి అందుకు ప్రతిఫలంగా నగదు ప్రయోజనం పొందినా లేకపోయినా సరే ఇది వర్తిస్తుంది. ఈ ఉల్లంఘనలకు పాల్పడిన ఏ వ్యక్తి అయినా బహిష్కరణ, నగదు పెనాల్టీలు, మరియు జైలుశిక్షలకు గురి అవుతారు.

ఒక సమాచారం, సంబంధిత కంపెనీ యొక్క అధికారి ద్వారా బహిరంగంగా ప్రకటించబడిన మూడో వ్యాపార దినం నాటికి "పబ్లిక్" గా పరిగణించబడుతుంది. AOI, దానియొక్క డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, మరియు ఏజెంట్లు సెక్యూరిటీల చట్టం ఉల్లంఘించినట్లయితే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు గురికాబడతారు. అధికారులు, ఉద్యోగులు, మరియు ఏజెంట్లు ఈ విధానాన్ని ఉల్లంఘించినట్లయితే క్రమశిక్షణా చర్యలకు గురవుతారు, ఇవి ఉద్యోగం నుంచి తొలగించడం వరకూ ఉండవచ్చు. అలాగే, ఒక డైరెక్టర్ యొక్క రాజీనామా కూడా కోరబడుతుంది.

మరింత వివరణాత్మకమైన మార్గదర్శకం కోసం కంపెనీ యొక్క ఇన్‌సైడర్ ట్రేడింగ్ విధానాన్ని చూడండి.

## కార్పోరేట్ అవకాశాలు

డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల యొక్క అనుమతి లేకుండా కార్పోరేట్ సంపద, సమాచారం లేదా హోదాను ఉపయోగించి కనుక్కొన్న అవకాశాలను తమ కొరకు లేదా ఇతరులకు పాస్ చేయడం వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించడం నిషేధించబడింది. డైరెక్టర్, అధికారి, ఉద్యోగి లేదా ఏజెంటు కూడా కార్పోరేట్ సంపద, సమాచారం, హోదాహోదాలను అక్రమంగా వ్యక్తిగత లాభానికి, కంపెనీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పోటీచేయకూడదు, డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, మరియు ఏజెంట్లు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ప్రయోజనాలను కాపాడడం కోసం అవకాశం ఏర్పడినపుడు అది నెరవేర్చాల్సిన బాధ్యత కలిగి ఉంటారు.

## లంచం మరియు అవినీతి

ముడుపులు లేక లంచం చెల్లించడం చట్టవిరుద్ధం.ఒక ప్రభుత్వ అధికారికి (ప్రభుత్వ రంగం ముడుపులు) లేక ప్రైవేట్ కంపెనీ లేక పౌరుడికి (ప్రైవేట్ రంగం ముడుపులు) గాని ముడుపులు ఆశ చూపకూడదు. అది మనం పనిచేసే సమాజాలకు హాని చేస్తుంది. మనం క్రియాశీలకంగా పని చేసి ముడుపులు చెల్లించడాన్ని అరికట్టడానికి తోడ్పడాలి. మనమందరం దేశీయ మరియు విదేశాలలోని ముడుపుల వ్యతిరేక చట్టాల్ని తప్పక పాటించాలి. విదేశీ ముడుపుల వ్యతిరేక చట్టాలంటే ఒక దేశం విదేశాలలో ముడుపులను చెల్లించడాన్ని నిరోధించే చట్టం.



మనం లంచాలను ఎన్నడైన ఏ రూపంలోను సరే చెల్లించకూడదు

- బహుమతుల చెల్లింపులు - చిన్న మొత్తాలయినా
- సరైన భద్రతలేని, రెగ్యులేటరీ ఆమోదాలు, అనుకూలమైన పన్ను లేక కష్టం విధానం, లైసెన్సులు, ఆమోదాలు లేక మరే ఇతర లాభాల కొరకు చేసే చెల్లింపులు
- పోటీదారులకు రహస్య సమాచారాన్ని చేరవేసే క్రమంలో చెల్లింపులు
- అవినీతి ఉద్దేశ్యంతో చేసిన లేదా అభ్యర్థించిన అక్రమ కమీషన్ చెల్లింపులు
- అర్హతలేని వినియోగదారునికి ప్రోత్సాహకాలు
- బ్యాంకులు లాంటి రుణదాతల నుండి అనుకూలమైన ప్రయోజనాలు పొందినందుకుగాను చెల్లింపులు

ఏది ఏమైనప్పటికి ముడుపులు చెల్లించడం చట్టరీత్యానేరం మరియు అది కంపెనీ పాలసీకి విరుద్ధం. ఒకవేళ ఒక ప్రభుత్వ అధికారికి లంచం ఆశ చూపిన లేక ప్రైవేట్ కంపెనీ లేక ఒక పౌరుడు వినియోగదారుడు లేక సప్లయర్, ఏ సందర్భంలోను ఏ విషయానికైనా ఈ అంశంపై అలయన్స్ వన్ అప్రమత్తంగా ఉండాలి.

### *పబ్లిక్ సెక్టార్ లంచం జాగ్రత్తలు*

U.S. ఫారిన్ కరప్ట్ ప్రాక్టీస్ యాక్ట్ (“FCPA”) AOI లాంటి ఒక అమెరికన్ కంపెనీ లేదా ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అనుబంధ సంస్థలు, సంబంధ సంస్థలు, ఏజెంట్లు, సేల్స్ ప్రతినిధులు లేదా ఇతర మధ్యవర్తులు మరియు ఈ సంస్థల ఉద్యోగులు అందరూ, ఏదైనా ఇవ్వడం, ప్రభుత్వాధికారులకు ఏదైనా ఆశించి లేదా ఆకాంక్ష లేదా ఉద్దేశంతో వారి కంపెనీతో వ్యాపారం నిర్వహణ యొక్క నిర్ణయాన్ని ప్రభావితం చేయడం కోసం ఇవ్వడాన్ని చట్టవ్యతిరేకంగా నిర్ణయించింది. ఇది నూతన వ్యాపారం, ప్రస్తుత వ్యాపారాన్ని నిలబెట్టుకోవడం, లేదా ఏదైనా లాభాన్ని ఆశించి చేసే చర్యలు కూడా ఇందులోనికి వస్తాయి.

FCPAను క్రిమినల్ అంశాలలో U.S. డిపార్ట్ మెంట్ ఆఫ్ జస్టిస్ (“DOJ”) మరియు సివిల్ అంశాలలో U.S. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (“SEC”) అమలుపరుస్తుంది. FCPA లో రెండు ప్రధాన అంశాలుంటాయి: (a) యాంటీ బ్రైబరీ నిబంధనలు (లంచాల వ్యతిరేక అంశాలు) మరియు (b) అకౌంటింగ్ అంశాలు.

a) FCPA యొక్క ఈ యాంటీ బ్రైబరీ నిబంధనలు ప్రభుత్వాధికారులకు చేసే అక్రమ చెల్లింపులను నేరాలుగా నిర్ణయిస్తాయి. FCPA యొక్క యాంటీ బ్రైబరీ నిబంధలను ఇవి:

- **ఏదైనా విలువ కలిగిన** ఒక చెల్లింపు, ఇస్తాననడం, లేదా వాగ్దానం;
- ఎవరైనా **ప్రభుత్వ అధికారికి**, ఎవరైనా అమెరికాయేతర రాజకీయ పార్టీకి లేదా రాజకీయ వేత్తకు, విదేశీ రాజకీయ పక్షం యొక్క అభ్యర్థికి, లేదా ఎవరైనా ఇతర వ్యక్తికి మనం చేసే చెల్లింపులలో కొంత మొత్తం లేదా చెల్లిస్తామన్న వాగ్దానంలో కొంత ఈ వ్యక్తులలో కొందరికి చేరుతుందని తెలిసి ఉండడం;
- ఒక **నీతిబాహ్యమైన ఉద్దేశంతో అధికారికమైన చర్య లేదా నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికి**, ఒక వ్యక్తిని తాను చట్ట ప్రకారం చేయాల్సిన విధిని చేయకుండా ఉండమనడం లేదా చేయకూడనిది చేయాల్సిందిగా

?

**మీకు తెలుసా?**

ఒక ప్రభుత్వ ఉద్యోగి లేక ఒక ప్రైవేట్ పౌరుడు అనే భేదం లేకుండా లంచం ఏరూపంలోనైనా సరే ఇవ్వడం లేక తీసుకోవడం కంపెనీ పాలసీకీ వ్యతిరేకం



# లంచం మరియు అవినీతి
(కొనసాగింపు)

ప్రోత్సాహపెట్టడం, లేదా ఆ వ్యక్తిని తన పలుకుబడిని ఉపయోగించి ఏదైనా ప్రభుత్వ చర్య లేదా నిర్ణయాన్ని ప్రభావితం చేయించడం;

- ఎవరైనా వ్యక్తి లేదా కంపెనీ **వ్యాపారాన్ని సంపాదించడానికి లేదా నిలబెట్టుకోవడానికి** లేదా చేయాల్సిందిగా నిర్దేశించడానికి సహాయం చేయడం.



?

## ఇది మీకు తెలుసా?

లంచం చట్టరీత్యా నేరం, అంతేగాకుండా కంపెనీ బుక్స్ మరియు రికార్డ్స్ ప్రకారం అక్రమ లావాదేవీలు ప్రత్యేకమైన మరియు తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది.

"ఏదైనా విలువైనది" విస్తృత అర్థంలో వివరించబడింది. నగదుకు అదనంగా, ఏదైనా రూపంలోని ప్రతిఫలం కలుపుకొని, తమ కుటుంబ సభ్యులకు కూడా మరియు మరొక వ్యక్తికి ప్రయోజనం కలిగే విధంగా నిర్దేశించడం కూడా. వీటికి ఉదాహరణలు ఇలాంటివి ఉండవచ్చు:

- నగదు, నగదుకు సమానమైన, లేదా మరొక ప్రయోజనం (ట్రావెలర్ చెక్, ట్రావెల్ ప్రయోజనాలు);
- వ్యక్తిగత సేవలు;
- ఉద్యోగ కల్పన లేదా ఉద్యోగం కల్పిస్తానన్న ఆశ;
- అధికారిక ప్రయోజనం కలిగే విధంగా స్వచ్ఛంద విరాళాలు ఇవ్వడం;
- రాజకీయపరమైన చందాలు; మరియు
- ప్రభుత్వ అధికారులు లేదా వారి సిబ్బందికి కంపెనీ యొక్క ఉత్పత్తుల లేదా సేవలను ప్రమోట్ చేయడానికి, ప్రదర్శించడానికి లేదా వివరించడానికి గాను కంపెనీ యొక్క సౌకర్యాల వినియోగం (ఎయిర్ క్రాఫ్ట్, ఇళ్లు, వాహనాలు, బోట్లు, కలుపుకొని ఇవి మాత్రమే కాక. మొ.).

b) FCPA యొక్క అకౌంటింగ్ నిబంధనలు కంపెనీలు పుస్తకాలు మరియు రికార్డులను ఖచ్చితంగా నిర్వహించాలని మరియు వ్యాపార లావాదేవీలన్నీ న్యాయంగా ప్రతిఫలించాలనీ మరియు అందుకోసం అంతర్గత అకౌంటింగ్ నియంత్రణలను నిర్వహించాలనీ నిర్దేశిస్తుంది. ఇతర అంశాలలో, ఈ నిబంధనలు "కలుషిత" నిధులు, పుస్తకాలలో లేని లావాదేవీలు మరియు అవాస్తవిక వ్యయ వర్గీకరణలు అంటే తద్వారా ముడుపులు చెల్లించి ఆ మొత్తాన్ని ఎలా చెల్లించారో దాచిపెట్టడం వంటివి నిరోధించే అంశాలు పొందుపరచబడి ఉన్నాయి.

FCPA లేదా స్థానిక యాంటీ బ్రైబరీ చట్టాల యొక్క ఉల్లంఘన జైలుశిక్ష, పెద్దమొత్తంలో జరిమానాలు, మరియు ఇతర పెనాల్టీలకు దారితీస్తుంది. ఉదాహరణకు వ్యక్తులకు $250,000 USD వరకూ జరిమానా మరియు/ లేదా 5 సంవత్సరాల వరకూ జైలుశిక్ష ఈ యాంటీ బ్రైబరీ నిబంధనల ఉల్లంఘనకు విధించవచ్చు; లేదా, అకౌంటింగ్ నిబంధనల ఉల్లంఘనలకు, అందుకు కారకులయిన వ్యక్తులకు $5 మిలియన్ USD జరిమానా మరియు లేదా 20 సంవత్సరాల వరకూ జైలుశిక్ష విధించవచ్చు. అదనంగా, కంపెనీయే క్రిమినల్ చర్యలను, పెద్ద మొత్తాలలో జరిమానాలను మరియు ఇతర పెనాల్టీలను ఎదుర్కోవాల్సి రావచ్చు. స్థానిక వ్యాపార విధానాలు ఇలాంటి వాటిని పట్టించుకోవడమో లేదా వాటిని వదిలివేయడమో అనేది మన వాదనకు మద్దతు

కాబోదు. ఏ ఉద్యోగి అయినా ఈ విధానానికి విరుద్ధంగా ఒక బహుమానం ఇవ్వడానికి ఏర్పాట్లు చేసినా, ఇవ్వబోయినా, విలువైన వస్తువు సమకూరుస్తానని వాగ్దానం చేసినా కంపెనీ ద్వారా తీవ్రమైన క్రమశిక్షణా చర్యలకు గురవుతారు, ఇది ఉద్యోగం నుంచి తొలగింపు వంటి తీవ్రమైన శిక్ష కూడా కావచ్చు.

ఉద్యోగి ద్వారా నేరుగా లేదా మరొకరి ద్వారా బహుమతి, ఆఫర్ చేయడం, వాగ్దానం చేయడం చేసినా కూడా FCPA సమానంగా వర్తిస్తుంది. ఇలాంటి అంశాలలో FCPA “ఇతర మార్గాల ద్వారా ప్రయత్నించడాన్ని” అక్రమమైన మార్గంగా పరిగణిస్తుంది లేదా ఒకవేళ ఏదైన తృతీయ పక్షం మన తరపున అక్రమంగా బహుమతులను, ఆఫర్లను లేదా వాగ్దానాలను చేస్తూ ఉందని కొద్దిగా తెలిసినా వాటిని పరిగణించకపోవడం లేదా పరిస్థితులను వదిలివేయడం జరుగుతుంది. ఇంకా ఒక తృతీయ పక్షం లేదా మధ్యవర్తులకు ఆ పక్షం వాళ్ళు అక్రమంగా బహుమతులు, ఆఫర్లు లేదా వాగ్దానాలు చేసే ఉద్దేశంతో ఉంటే వారికి నగదు చెల్లించినా ఆ లావాదేవీలన్నింటినీ అక్రమ లావాదేవీలుగా భావించడం జరుగుతుంది.

**ఎవరు ప్రభుత్వ ఉద్యోగి?**

కంపెనీ విధాన ప్రయోజనాల కొరకు, “ప్రభుత్వ అధికారి” అనే పదాన్ని తప్పక ఒక విస్తృత అర్థంలో తీసుకోవాలి మరియు ఇది వీటిని కలిగి ఉంటుంది కాకపోతే వీటికి మాత్రమే పరిమితం కాదు, కస్టమ్స్ మరియు ఇమిగ్రంట్ అధికారులు, ఎన్నికైన లేదా నియామకమైన అధికారులు శాసన సభ్యులు, మేయర్లు, ప్రభుత్వ మంత్రులు మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ; అంతర్జాతీయ ప్రజా సంస్థలయినటువంటి ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల అధికారులు లేదా ఉద్యోగులు; వివిధ పొగాకు నియంత్రణాధికారులు వ్యవసాయ అధికా ; రాజకీయ పార్టీ సభ్యులు లేదా రాజకీయ గృహం యొక్క అభ్యర్థులు ఉండవచ్చు.

**సంక్లిష్ట ప్రాధాన్యతలలో, ఏదైనా హోదాలో ఉన్న ఏ ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగి అయినా, పొగాకు ప్రభుత్వ సంస్థ లేదా ఏకచ్ఛత్రాధిపత్యం గలవాళ్లు ప్రభుత్వ అధికారులు.** ఇందులో కంపెనీ కస్టమర్లు, కూడా ఉంటారు కాకపోతే వీటికి మాత్రమే పరిమితం కాదు:

- చైనా టొబాకో ఇంటర్నేషనల్
- ఈస్టర్న్ కంపెనీ
- ఫాబ్రికా దుహ్నై సరజీవో, బోస్నియా & హెర్జెగోవినా
- గ్లోబల్ టొబాకో లిమిటెడ్.
- ఇంపీరియల్ వినా డానాంగ్
- జపాన్ టొబాకో, ఇంక్.
- ఖ్నోయ్ సిగరెట్ ఫ్యాక్టరీ
- కొరియా టుమారో మరియు గ్లోబల్ కార్పొరేషన్.
- లిబియాన్ టొబాకో కంపెనీ
- సైగాన్ టొబాకో కంపెనీ
- సొసైటె నేషనల్ డెస్ టబాక్స్ ఎట్ అల్యూమిటీస్, అల్జీరియా
- తైవాన్ టొబాకో అండ్ లిక్కర్ కార్పొరేషన్
- థాయిలాండ్ టొబాకో మోనోపాలీ
- త్రైయాన్ లి ఇంటర్నేషనల్ కార్పొరేషన్ లిమిటెడ్.
- వియాత్నాం నేషనల్ టొబాకో కార్పొరేషన్
- వియత్నాం టొబాకో ఇంపోర్ట్

?

మీకు తెలుసా?

ప్రభుత్వ అధికారులు కొంత మంది అవినీతి వ్యతిరేక చట్టానికి కట్టుబడి పని చేస్తున్నట్లు వినియోగదారులు భావిస్తారు. వారిని జాబితాలో చూడవచ్చు. ఒకవేళ మీరు ప్రభుత్వ యాజమాన్యం ద్వారా నియంత్రించబడుతున్న ఒక కస్టమర్ భావిస్తే *CCD* తెలియజేయడానికి ఎడమవైపు జాబితా చూడండి, ఈ జాబితాలో ఉన్నారా.



LTC.

ఎక్స్ పోర్ట్ కంపెనీ

- నేషనల్ టొబాకో ఎంటర్ ప్రైజ్, ఎథియోపియా
- రెగీ నేషనల్ డెస్ టబక్స్ డెస్ అల్యూమెటెస్, టునిసియా

దీని అర్థం ఏమిటి? ప్రభుత్వానికి పనిచేసే ఒక వ్యక్తి ప్రధాన మంత్రి నుంచి పోస్టును చేరవేసే వ్యక్తి వరకూ అంతా, కంపెనీ విధానాల ప్రకారం "ప్రభుత్వ అధికారులు"గా భావించబడతారు అని దీని అర్థము. ఎవరైనా కోర్టు ఉద్యోగి, జడ్జీలు, క్లర్కులు మొదలైనవారిని కూడా ఈ విధానాల ప్రకారం "ప్రభుత్వ అధికారులు"గా భావిస్తారు. "ప్రభుత్వ అధికారులలో" వారి కుటుంబ సభ్యులు లేదా ఇతర వ్యక్తులు ప్రభుత్వ అధికారుల ద్వారా ఏదైనా విలువైన వస్తువును ఆ ప్రభుత్వ అధికారికి అందజేయాల్సి ఉంటే వారి తరపున స్వీకరించడానికి ఎంపిక చేయబడినా లేదా ఆ వ్యక్తి కేవలం ఒక బినామీగా ఆ ప్రభుత్వాధికారికి ఆ ప్రయోజనాన్ని చేరవేయడానికి ఒక మార్గంగా ఏర్పాటు చేయబడినా వారు కూడా.

మీకు మనం లావాదేవీలు జరిపే వ్యక్తి సంబంధిత యాంటీ కరప్షన్ చట్టాల ప్రకారం కవర్ అవుతాడో లేదో అని సందేహం ఉన్నట్లయితే, మీరు CCD ని సంప్రదించాలి.

FCPA ద్వారా "ఏదైనా విలువైనది" విదేశీ అధికారులకు అందజేయడం, క్రింది కొద్ది మార్గదర్శకాలలో మినహా నిషేధించబడింది.

**బహుమతులు**: పోటీ ఉన్న పరిస్థితులలో కంపెనీకి అనుకూలంగా ప్రయోజనం కలిగించేరీతిలో వ్యవహరిస్తారని ఆశించి ప్రభుత్వాధికారులకు బహుమతులను అందజేయవద్దు. మనం ప్రభుత్వాధికారులకు అందజేసే బహుమతులన్నీ మన విధానానికి అనుగుణంగా మాత్రమే ఉండాలి. సాధారణ వ్యవహారాలలో క్రింది నియమాలు వర్తిస్తాయి : (i) ప్రభుత్వాధికారులకు నగదు బహుమానాలు ఇవ్వడం ఎన్నటికీ అనుమతించరు; (ii) కంపెనీ లోగో కలిగినటువంటి చిన్న చిన్న బహుమతులు గౌరవానికి, మర్యాదకు లేదా పరస్పర అభినందనాపూర్వకంగా ఇవ్వవచ్చు; (iii) బహుమతుల యొక్క విలువ కనీస స్థాయిలో ఉండాలి, మరియు ఆ సంబంధిత దేశంలోని పరిస్థితులకు తగినట్లుగా ఉండాలి; మరియు (iv) బహుమతులు స్థానిక చట్టాల ప్రకారం మరియు సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా అనుమతించబడేలా ఉండాలి. మీకు ఒక బహుమతి సరైనదో కాదో అనే సందేహం కలిగినట్లయితే మీరు ముందుగా కంపెనీ యొక్క CCD లను సంప్రదించాలి.

స

మరింత సమాచారం కొరకు

ఈ విభాగంలో ప్రభుత్వ అధికారులకు రవాణా మరియు వినోద ఖర్చులకు సంబంధించి ప్రస్తావించిప్పటికీ, కంపెనీ గ్లోబల్ ట్రావెల్ మరియు వినోద పాలసీకి సంబంధించి ఏ విధమైనవి సొంత ఖర్చులు

**ప్రయాణ వ్యయాలు**: ప్రభుత్వాధికారులకు ప్రయాణం మరియు బస ఏర్పాట్లకోసం కంపెనీ చేసే ఏవైనా చెల్లింపులు (మన మోనోపలీ కస్టమర్లతో సహా) తప్పనిసరిగా ముందుగానే కంపెనీ CCD ద్వారా ఆమోదించబడి ఉండాలి. సాధారణ పరిస్థితులలో క్రింది నియమాలు వర్తిస్తాయి: (i) కేవలం కంపెనీ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి లేదా దానికి సంబంధించిన ప్రత్యక్ష వ్యయాలు మాత్రమే తిరిగి చెల్లించబడతాయి; (ii) కేవలం సముచితమైన (ఫస్ట్ క్లాస్ కాదు) ఎయిర్ ఫేర్ మాత్రమే చెల్లించబడుతుంది; (iii) ప్రయాణం చేయబోయే ప్రభుత్వ అధికారులు ఫలానా అని కంపెనీ ద్వారా ఎంపిక చేయబడకూడదు (కాకుండా, ప్రభుత్వ ఏజెన్సీ లేదా AOI కస్టమర్ మాత్రమే ఎంపిక చేయాలి); (iv) కేవలం ఎంపిక చేసిన అధికారికి సంబంధించిన ప్రయాణ ఖర్చులు మాత్రమే, వారి కుటుంబ సభ్యుల ప్రయాణ వ్యయాలు కాదు

వ్యాపార వినోదం: మీరు ఒక ప్రభుత్వాధికారికి వినోదాలను అందజేయడం (లేదా అందిస్తామని ఆఫర్ చేయడం) పోటీయుత పరిస్థితులలో కంపెనీకి ప్రాధాన్యత కలిగిస్తారన్న ఉద్దేశంతో చేయరాదు. వ్యాపారంలో పరస్పరం మనం ఇచ్చిపుచ్చుకునే మర్యాదలు మనం ఏకచ్ఛత్రాదిపత్యం లేని కస్టమర్లతో వ్యవహరించేటపుడు సరైనవిగా భావించబడేవి ఏకఛత్రాధిపత్యం గల కస్టమర్లకు సరియైనది కాకపోవచ్చు (ప్రభుత్వ అధికారులు). ప్రభుత్వాధికారులకు వినోద మర్యాదల కోసం చేసే ఖర్చులు కేవలం క్రింది కేసులలో మాత్రమే అనుమతిస్తారు ఎప్పుడైతే (i) నేరుగా కంపెనీ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి, ప్రదర్శన లేదా కంపెనీ వ్యాపారం యొక్క వివరణలు సంబంధించినవి మాత్రమే; (ii) సహేతుకమైన మొత్తాలలో మాత్రమే; (iii) స్థానిక చట్టాలు మరియు ఉద్యోగి యొక్క యాజమాన్యం యొక్క మార్గదర్శకాలకు లోబడి ఉంటేనే; (iv) స్థానిక సంప్రదాయాలకు అనుగుణంగా ఉన్నప్పుడే; మరియు

(v) అనుచితంగా ఉండకుండా ఉండడం కోసం మాత్రమే. ఒకవేళ మీకు ఒక వినోద వ్యయం సరైనదోకాదో అనే సందేహం కలిగినట్లయితే మీరు ముందుగా కంపెనీ యొక్క CCD లను సంప్రదించాలి.

ప్రభుత్వాధికారులకు మీరు అందించే బహుమానాలు, ప్రయాణ లేదా వినోద మర్యాదలు స్థానిక చట్టాలు లేదా మర్యాదలతో సంబంధం లేకుండా ఎల్లవేళల కంపెనీ విధానాలతో అనుగుణంగా ఉన్నదని మీరు నిర్ధారించుకోవాలి.

**పనిచేయించే లేదా "చమురు" చెల్లింపులు**: కొన్ని దేశాలలో, ప్రభుత్వాధికారులు రొటీన్‌గా జరిగే ప్రభుత్వ చర్యలను నిర్వహించడానికిగాను చిన్న చిన్న మొత్తాలలో చెల్లింపులు చేయాల్సిందిగా కోరుతుంటారు. అవి క్రింది పరిస్థితులలో మాత్రమే అనుమతించబడతాయి:

- చెల్లింపులు తక్కువ మొత్తంలో ఉన్నప్పుడు;

స

మరింత సమాచారం కొరకు

చెల్లింపులు మరియు ఇతర సమ్మతి విషయాలకు సంబంధించి మరింత తెలుసుకోవడానికి,ఇంటర్నెట్ పేజీలో వీడియో ప్రదర్శనలను చూడండి. మీరు *AOI* ఇంటర్నెట్

# లంచం మరియు అవినీతి
(కొనసాగింపు)

- ఆ చెల్లింపు [illegible] వచ్చే ప్రభుత్వ అనుమతికి సంబంధించినపుడు అంటే ఆ చెల్లింపుకు సంబంధం లేకుండానే కంపెనీ అన్ని విధాలుగా ఆ ప్రభుత్వ చర్యకు అనుమతి పొంది ఉన్నట్లయితే. ఆ వ్యాపారానికి సంబంధించి విచక్షణా అధికారంతో సంబంధంలేని మామూలు ప్రభుత్వ చర్యలకు మాత్రమే; మరియు
- చెల్లింపు స్థానిక చట్టం, నియమం, మరియు ఆచారం, లేదా ఆ మామూలు ప్రభుత్వ చర్యను సాధించుకోవడానికి మరే ప్రత్యామ్నాయం లేకుండా ఉన్నట్లయితే.

ముఖ్యంగా విమర్శనాత్మకంగా, మరియు FCPA ప్రకారం ఈ చెల్లింపులు కేవలం చాలా తక్కువ పరిస్థితులలో అనుమతించబడ్డప్పటికీ, అవి ఇతర దేశాల చట్టాల ప్రకారం చట్టబద్ధమైనవి కాకపోవచ్చు, మనం చెల్లింపులు చేయబోతున్న దేశాల చట్టాలతో సహా, UK బ్రైబరీ యాక్ట్, O.E.C.D. యాంటీ బ్రైబరీ కన్వెన్షన్ మరియు ఇతర చట్టాలు. అలాంటి పరిస్థితులలో, చెల్లింపులను గురించి ఆలోచించి, తప్పనిసరి అయితే తప్ప, కేవలం చాలా అరుదైన పరిస్థితులలో మాత్రమే మరో మార్గాంతరం లేనప్పుడే చెల్లింపులు చేయడాన్ని పరిగణించాలి. సాధ్యమైతే, మీకు ముందుగానే తెలిసియుంటే, మీరు CCD యొక్క రాతపూర్వక ముందస్తు అనుమతిని తప్పక పొందాలి.

ఇంకా, కొన్ని అరుదైన పరిస్థితులలో అలాంటి చెల్లింపులనుంచి తప్పించుకోలేనట్లయితే, ఆ చెల్లింపులను గురించి వివరణ ఇవ్వడం చట్టప్రకారం అవసరం కూడా, ఆ వివరణ వివరాలను పుస్తకాలలో మరియు కంపెనీ యొక్క సంబంధిత రికార్డులలో ఖచ్చితంగా నమోదుచేయాలి, ఎట్టి పరిస్థితులలోనూ మన పుస్తకాలు మరియు రికార్డులలో ఆ చెల్లింపులను దాచిపెట్టడం చేయరాదు. ఈ చెల్లింపులను చేయడానికి సంబంధించి మీకు ఏమైనా సందేహాలు తలెత్తితే AOI యొక్క CCD లను సంప్రదించాలి.



**రాజకీయ కార్యాచరణ మరియు చందాలు**

ఉద్యోగులు వారి యొక్క వ్యక్తిగత హోదాలో రాజకీయ విధానంలో పాల్గొనడానికి ప్రోత్సహించబడతారు. కాకపోతే, మీరు తప్పనిసరిగా, నిష్ఠగా, కంపెనీ యొక్క హోదాకు భంగం కలిగే రీతిలో ఒక ప్రత్యేక అభ్యర్థి లేక అంశానికి సంబంధించి కంపెనీకి ప్రాతినిధ్యంతో కనిపించకూడదు. ఎట్టి పరిస్థితులలోనూ రాజకీయ విధానానికి సంబంధించి కంపెనీ యొక్క లెటర్ హెడ్‌ను మీరు ఉపయోగించుకోకూడదు. అలాగే,

ఎట్టి పరిస్థితులలోనూ వ్యక్తిగత హోదాలో రాజకీయ పక్షాలకు ఇచ్చిన విరాళాలను కంపెనీ తిరిగి అతనికి చెల్లించదు.

